https://vijayamdaily.com

# విజయం


అక్షర సమరానికి నాంది..

పేజీలు : 08

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం / ఏప్రిల్ 22/ 2023

https://vijayamdaily.com



# సహనానికి ప్రతీక రంజాన్

- తెలంగాణలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం
- లౌకిక వాదంలో కేసీఆర్ దేశానికే ఆదర్శం
- పండుగలు జీవన ప్రవంతిలో భాగం
- అల్లా అనుగ్రహం, ఆశీస్సులు అందరిపై ఉండాలి
- అంతా సుఖ,శాంతులతో జీవించాలి
- ముస్లిం సంక్షేమానికి తెలంగాణా ప్రభుత్వం పెద్దపీట
- ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు

5లో..



**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 21 (విజయం న్యూస్):**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముస్లిం సోదరీ, సోదరీ మణులందరికీ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పవిత్ర రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. అల్లా అనుగ్రహం, ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఎల్లవేళలా ఉండాలని, వారు జీవితాలను సుఖ శాంతులతో ఆనందంగా, ఉల్లాసంగా గడపాలని నామ ఆకాంక్షించారు. కోరుకున్న వాటినన్నింటిని వారికి అల్లా ప్రసాదించి, అందరి జీవితాల్లో సుఖ, సంతోషాలు,వెలుగులు నింపాలన్నారు. పండుగలు మన జీవన ప్రవంతిలో ఒక భాగమై, జాతీయతకు, సంస్కృతి వికాసానికి దోహదం చేస్తున్నాయని అన్నారు. ఏ పండుగ అయినా మానవాళికి హితాన్నే భోదిస్తుందన్నారు. ప్రతి పండుగ వెనుకా ఒక పరమార్ధం దాగి ఉంటుందని, మనిషికి క్రమశిక్షణ నేర్పి, ధర్మాన్ని, దయాగుణాన్ని ప్రబోధించేవే పండుగలన్నారు.



# ప్రతిగింజను కొనుగోలు చేస్తాం..

5లో..

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి
- తల్లాడ మండలంలో మిట్టపల్లి క్లస్టర్ రేజర్లకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ, ఖమ్మం, ఏప్రిల్ 21 (విజయం న్యూస్):**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్య సేకరణ పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని తల్లాడ మండలం మిట్టపల్లి క్లస్టర్ రేజర్ల కొనుగోలు కేంద్రంలో ధాన్య కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌లతో



## మన ఊరు-మనబడి కిందా మంజూరైన పనులను పూర్తి చేయండి

### తల్లాడ, కల్లూరు పాఠశాలలను పరిశీలించిన కలెక్టర్ విపి.గౌతమ్

5లో..

**తల్లాడ,ఖమ్మం ఏప్రిల్ 21(విజయం న్యూస్):**

మన ఊరు- మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తల్లాడ మండలం నూతనకల్, తల్లాడ, కల్లూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో మన ఊరు- మన బడి క్రింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల పునః ప్రారంభం నాటికి పనులన్నీ పూర్తవ్వాలని, ఈ దిశగా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతనకల్ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 29.65 లక్షల అంచనాలతో పనులు చేపట్టినట్లు, ఇందులో రూ. 22 లక్షలు మన ఊరు-మన బడి, రూ. 7.65 లక్షలు ఉపాధిహామీ నిధుల క్రింద చేపట్టినట్లు ఆయన తెలిపారు. స్లాబ్ మరమ్మత్తులు, పూర్తయినట్లు, కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులు ప్రగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు.

## కాంగ్రెస్‌కు కంచు కోట ఖమ్మం

- నిరుద్యోగ నిరసన దీక్షతో ప్రభుత్వానికి వణుకు పుట్టాలి
- సన్నాహక సమావేశంలో వేం నరేందర్ రెడ్డి

5లో..



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

రాష్ట్ర రాజకీయాల్లో ఖమ్మానికి ఓ ప్రత్యేకత ఉందని కాంగ్రెస్ కు ఖమ్మం కంచుకోట అని మాజీ శాసనసభ్యులు వేం నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మహమ్మద్ జావేద్ లు ఏర్పాటు చేసిన స్వన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

## దేశ సంపదను అంబానీ, ఆధానీలకు దోచిపెడుతున్న మోడీ

- కాయ కష్టం చేయకుండ అంబానీ, ఆధానీలు లక్షల కోట్లు ఎట్లా సంపాదించిండ్రు
- మోడీ పాలనలో పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలు
- తెలంగాణ ప్రజల సంపదను దోపిడీ చేస్తున్న బీఆర్ఎస్ పాలనకు ఇక చరమగీతం పాడాలి
- హాథ్ సే హాథ్ జోడో యాత్రలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,
- కూసుమంచి మండలంలోని పాలేరులో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు నేతృత్వంలో జోరుగా హాథ్ సే హాథ్ జోడో యాత్ర

3లో..

## రఘునాథపాలెం మండలంకు రూ.263 కోట్లు ఖర్చు చేశాం

- రూ.67 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి

3లో..

(రఘునాథపాలెం-విజయ్ం న్యూస్)

ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు.



# మినీ స్టేడియం పనులను త్వరతగతిన పూర్తి చేయండి

## - కల్లూరు, వైరాలో మినీ స్టేడియం పనులను పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్ 21(విజయం న్యూస్):** నియోజకవర్గాల్లో మంజూరయిన మినీ స్టేడియం నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి, క్రీడాకారులకు అందుబాటులో తేవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు, వైరా నియోజకవర్గం వైరా లో మినీ స్టేడియం నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రూ. 3.40 కోట్ల వ్యయంతో సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరులో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇండోర్ లో బ్యాడ్మింటిన్, కబాడ్డి, జిమ్, టేబుల్ టెన్నిస్ టెన్నిస్ క్రీడలు, అవుట్ డోర్ లో 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్, బాస్కెట్ బాల్ సింథిటిక్ కోర్ట్, వాలీబాల్, క్రికెట్, ఫుట్ బాల్, ఖోఖో, ఓపెన్ జిమ్ లు ఏర్పాటుచేయనున్నట్లు ఆయన అన్నారు. ఇండోర్ స్టేడియంలో పనులు పూర్తయినట్లు, ఆఫీస్ రూమ్, లాకర్ రూమ్, టాయిలెట్స్ నిర్మాణాలు పూర్తయినట్లు ఆయన తెలిపారు. అవుట్ డోర్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు వేగంగా పూర్తిచేస్తున్న కాంట్రాక్టర్ నాగేశ్వరరావు ను కలెక్టర్ అభినందించారు. వైరా మినీ స్టేడియం అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వైరాలో అవుట్ డోర్ లో చేపట్టిన బ్యాడ్మింటిన్ కోర్ట్ పనులను ఆయన పరిశీలించారు. ఇండోర్ షటిల్ కోర్ట్ మిగులు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. స్టేడియంలో విద్యార్థులను రప్పించి, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయాలన్నారు. కోచ్ లను అందుబాటులో ఉంచి, మంచి శిక్షణ ఇవ్వాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, పీఆర్ ఇఇ లు కెవికె. శ్రీనివాస్, చంద్రమౌళి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పరంధామ రెడ్డి, తహశీల్దార్లు అరుణ, బాబ్జి ప్రసాద్, వైరా మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ లు శ్రీదేవి, రవికుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# రక్తహీనత రహిత జిల్లాగా మార్చేందుకు ప్రయత్నం చేద్దాం

## - సమీక్ష సమావేశంలో అదికారలుకు సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్



ఖమ్మం ఏప్రిల్ 21(విజయం న్యూస్): ఖమ్మం జిల్లాను రక్తహీనత రహిత జిల్లాగా మార్చేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ లోపం నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో నమోద్కెన లబ్ధిదారులలో రక్తహీనత బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అంగన్వాడి టీచర్ల ప్రథమ లక్ష్యం అని, వైద్య శాఖ సిబ్బంది సమన్వయంతో అంగన్వాడి కేంద్రాలలోనే ఐరన్, ఫ్లోరిక్ యాసిడ్ మాత్రలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు, అదేవిధంగా గర్భిణీలలో రక్తహీనత బారిన పడకుండా విధిగా హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి ఆరోగ్య జాగ్రత్తలు సూచించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తక్కువ బరువుతో ఉన్న పిల్లలు, అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలను ప్రతి శుక్రవారం స్థానిక పబ్లిక్ హెల్త్ కేర్ సెంటర్‌లో వైద్య పరీక్షలు నిర్వహించి సాధారణ స్థితికి వచ్చేవరకు ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచాలని తెలిపారు. అతి తీవ్ర పోషణ లోపంతో బాధపడుతున్న పిల్లలకు అనుబంధ పోషకాహార కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి పౌష్టిక విలువలు పెంపొందించాలని, అంగన్వాడి కేంద్రాలలో ఖాళీ స్థలంలో పెరటి తోట పెంపకాలు నిర్వహించి గ్రామ, పట్టణాలలో పౌష్టికార విలువలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా సంక్షేమ అధికారిని సిహెచ్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాంబాబు, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ పి.సంపత్, జిల్లాలోని సిడిపివోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# అల్లా దయతో చల్లగా ఉండాలి

## - ముస్లిం సోదరులకు మాజీ ఎంపీ పొంగులేటి రంజాన్ శుభాకాంక్షలు



(ఖమ్మం-విజయం న్యూస్)

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పరస్పర ప్రేమ, శాంతి, సహనాన్ని ప్రబోధించిన రోజుగా రంజాన్ పండుగ జరుపుకుంటారన్నారు. అల్లా సర్వమానవాళికి ఆశీస్సులు అందజేయాలని, అందరి ఆయురారోగ్యాలను కాపాడాలని కోరుకుంటున్నానన్నారు. రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు.



# జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్యతో మండల నాయకుల భేటీ

**(ఇల్లందు-విజయం న్యూస్)**

మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్. కోరం కనకయ్య శుక్రవారం ఇల్లందు పట్టణంలో గల క్యాంపు కార్యాలయంలో రాఘబోయిన గూడెం గ్రామ పంచాయతీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి గ్రామ పంచాయతీ పరిదిలోగల డబుల్ బెడ్రూం గృహ సముదాయ ప్రాంగణంలో తీవ్ర నీటి సమస్య నెలకొని ఉందని జిల్లా పరిషత్ నిధులతో బోర్లు ఏర్పాటు చేసి నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా గ్రామంలో అసంపూర్తిగా నిలిచి ఉన్న పలు ఆలయాల పునఃనిర్మాణం గురించి ప్రస్తావించగా,సానుకూలంగా స్పందించి ఆలయాల పునః నిర్మాణం కోసం తనవంతు సహాయ సహకారాలు తప్పక అందిస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన్ను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ కున్సోత్ రాము, నాయకులు బియ్యన్ని సుధాకర్,శంకర్,ఆముధాల ప్రసాద్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నేత బొంగాను పరామర్శించిన నేతలు

## సాలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు

(కూసుమంచి -విజయం న్యూస్)

కూసుమంచి మండలం సంధ్యతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగా నాయక్ మాతృమూర్తి బానోతు సాలమ్మ(80) మృతి చెందగా ఆమె దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా సాలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం బొంగా నాయక్ కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన లికాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , టీపీసీసీ సభ్యులు రాయలనాగేశ్వరరావు, పార్టీ. కచ్చితంగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, బానోతు రాములు నాయక్, కనకం మైసయ్య, భూక్యా కృష్ణమూర్తి, బెల్లంకొండ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ సంపదను అంబానీ, ఆధానీలకు దోచిపెడుతున్న మోడీ



(కూసుమంచి -విజయం న్యూస్)

దేశ ప్రజల అందరికి సమానమైన హక్కు,ఆత్మగౌరవాన్ని కల్పించిన భారత రాజ్యాంగానికి కేంద్రంలోని బిజెపి పాలకులు తూట్లు పొడుస్తున్నారని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్‌లి ఫైర్ అయ్యారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ద్వారా భారత రాజ్యాంగాన్ని రూపొందించకుంటే ఇప్పుడు దేశంలో సామాన్యులు బ్రతికే పరిస్థితి ఉండేది కాదన్నారు. శుక్రవారం పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు నిర్వహిస్తున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఉద్దేశ్యాన్ని,విభజన రాజకీయాలతో దేశంలో రాజకీయ లబ్ధి పొందాలని మతం పేరిట బిజెపి చేస్తున్న దుశ్చర్యలను వివరించారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు, అడుగు అడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలన దోపిడి పాలన మారిందని ప్రజల సంపదన కెసిఆర్ కుటుంబం దోచుకుని దాచుకుంటుందని ఆరోపించారు ప్రజలు అందించిన పంటకు కూడా గిట్టుబాటు ధర కల్పించలేని దయనీయ దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఒకవైపు కేందనం మరోవైపు రాష్ట్రం ప్రజలను జలగల్లా పీల్చుకుంటూ ప్రజలు రక్తాన్ని కూడా వదలడం నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని,అలాంటి ప్రభుత్వాలను కూల్చేసి బీఆర్ఎస్ పార్టీ ని భూస్థాపితం చేయాలని కోరారు.





## స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

(ఖమ్మం -విజయం న్యూస్)

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు దివ్య ఖురాన్ పఠించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలియజేశారు. నెత్తిన సాంప్రదాయ తెల్లని టోపీ ధరించిన విద్యార్థులు ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి తమ మిత్రులకు సేమ్యాలు, మిఠాయిలు పంచి ఆనందోత్సవాలు జరిపారు. సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన రంజాన్ వేడుకలను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ రంజాన్ పర్వదినం అందరికీ మానవతా ధర్మాన్ని నేర్పుతున్నదని పేర్కొన్నారు. పేదలకు దానధర్మాలు చేసి ఆపదలో ఉన్న వారికి కొండంత అండగా నిలిచి భరోసా ఇవ్వాలన్న దివ్య సందేశాన్ని ఈద్-ఉల్-ఫితర్ మనకు వివరిస్తున్నదని చెప్పారు. 30 రోజులపాటు కఠోర దీక్షా దక్షతతో ఉపవాస దీక్షను ఆచరించడం ద్వారా సర్వకాలాలలో ఉత్తమ మానవులుగా జీవించాలని రంజాన్ పండుగ మనందరికీ సందేశాన్ని తెలియజేస్తున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ విజయ కుమారి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## గౌతంపూర్‌కు జాతీయ పురస్కారం పట్ల మంత్రి పువ్వాడ అభినందనలు..

**ఆరోగ్య పంచాయతీ విభాగంలో ఎంపిక**

**రాష్ట్రపతి చేతుల మీదుగా సర్పంచ్‌కు అవార్డు ప్రదానం పట్ల హర్షం**

**కలెక్టర్ అనుదీప్, డీపీవో రమాకాంత్, కార్యదర్శి షర్మిల లకు మంత్రి అభినందనలు**



(ఖమ్మం -విజయం న్యూస్,)

ఆరోగ్య పంచాయతీ విభాగంలో ఎంపికైన చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామ పంచాయతీకి ఉత్తమ పంచాయతీగా జాతీయ స్థాయిలో పురస్కారం లభించిడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో సోమవారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా సర్పంచ్ పొడియం సుజాత అవార్డు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్, జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీఓ రమాకాంత్, సర్పంచ్ సుజాత, పంచాయతీ కార్యదర్శి షర్మిల, ఎంపీవో సత్యనారాయణ, శుక్రవారం వీడీవోస్ కాలనీలోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారికి శాలువాకప్పి సత్కరించారు. ఇలాంటి అరుదైన గౌరవం భద్రాద్రి జిల్లాకు దక్కడం ఇది రెండోసారి అని, జిల్లా కలెక్టర్ అనుదీప్ సారథ్యంలో గతంలో స్వచ్ఛ గ్రామీణ్‌కు జాతీయ స్థాయిలో మూడవ ర్యాంకు రావడంతో జిల్లాకు గర్వకారణం అన్నారు. తెలంగాణలో సంక్షేమ పథకాల అమలు, జరుగుతున్న అభివృద్ధి దేశానికి గీటురాయిగా నిలవడంలంటదన్నారు. నేడు ఉత్తమ పంచాయతీలో ఆరోగ్య పంచాయతీ విభాగంలో జిల్లా, రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చుకొని నేడు జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికై ప్రశంసలు అందుకున యంత్రాంగానికి అభినందనలు తెలిపారు.

## ఇఫ్తార్‌లో పాల్గొన్న మంత్రి పువ్వాడ.

(ఖమ్మం -విజయం న్యూస్)

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని 37వ డివిజన్ జామ మజీద్ నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు. సందర్భంగా ఉపవాసం ఆచరిస్తున్న ముస్లిం సోదరులకు ఖజ్జూరాలు, పండ్లు తినిపించి ఈరోజు దీక్షను విరమింపజేశారు. అనంతరం వారితో పాటు మంత్రి పువ్వాడ నమాజును ఆచరించి, దువా చేశారు. ఇఫ్తార్ లో జహీర్ అలీ, ఎస్ కె. ముక్తార్, తాజ్‌ఉద్దీన్, అజీజ్, ఎంఎ కరీం, అశ్రీఫ్, రఫిక్, సలీం, తాజ్‌ఉద్దీన్, ఫరీద్, పగడాల నాగరాజు తదితరులు ఉన్నారు.



**ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు- మంత్రి పువ్వాడ..**

నెల రోజులపాటు పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు చేపట్టి రేపు రంజాన్ పర్వదినం జరుపుకోబోతున్న ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రంలో గంగా జమున తెహజీబ్ సంస్కృతి, సాంస్కృతిక వికాసం కొనసాగుతుందన్నారు. శాంతి, సౌశీల్యం, దయాగుణం చూపే అల్లా బోధనలు అందరూ అనుసరించాలని, ఈ పండుగ వేళ తెలంగాణ ప్రభుత్వం అందించిన రంజాన్ తోఫాలతో ప్రతి కుటుంబం ఆనందంతో పండగ నిర్వహించుకోవాలని అభిలాషించారు మంత్రి పువ్వాడ.ఈ సందర్భంగా మరోసారి ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయండి

**కొనుగోలు చేసిన ధాన్యాన్ని తూఖాలు వేసి తక్షణమే తరలించాలి**

**అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

2022-23 రబీ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్దనుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏరోజుకారోజు దిగుమతి చేసుకోవాలని మిల్లర్ల యాజమాన్యాలను, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో మిల్లుల బాధ్యులు, పౌరసరఫరాల, సహకార, ఐ.కె.పి, మార్కెటింగ్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కోనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకోవాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. వేచి ఉంచే ధోరని ఉండరాదని కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మేనేజర్ సోములు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నాగరాజు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియోషన్ అధ్యక్షులు బొమ్మారాజేశ్వరరావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# సాదుకుంటారా.. సంపుకుంటారా..

## మంత్రి పువ్వాడ

- రామనుజవరం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి
- కార్యకర్తలే బలం ప్రజలే బలగం ఎమ్మెల్యే సండ్ర
- ప్రత్యేక ఆకర్షణంగా భారీ హోర్డింగ్

**తల్లాడ ఏప్రిల్ 21 (విజయం న్యూస్)**

రాష్ట్ర ప్రగతి కోసం అనునిత్యం అలుపెరగుండా కృషి చేస్తూ, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సాదుకుంటారా లేదంటే సంపుకుంటారా ఆలోచించాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఖమ్మం జిల్లా సతుపల్లి నియోజకవర్గం రామానుజవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ..మన రాష్ట్రంలో 4 కోట్ల పై బడిన ప్రజానీకం ఉందని, అందుకు సరిపోను తిండి గింజలు మన రాష్ట్రంలోనే పండిస్తున్నామన్నారు. మన రాష్ట్రంతో పాటు ఇతర అనేక రాష్ట్రాలకు తిండి గింజలు అందిస్తున్న గొప్ప రాష్ట్రం మనది.ముఖ్యంగా సత్తుపల్లి నియోజకవర్గంది అని అన్నారు.ఖమ్మం జిల్లాలోని చివరి ఎకరా వరకు సాగర్ జలాలు అదెలా ఎమ్మెల్యే సండ్ర విశేష కృషి చేస్తున్నారని, ఇంత చోరవ వేరే నాయకులకు ఉంటదా.అంత చొరవ చుపగలరా అని అన్నారు. కాకరకాయ కూడా పంచని నేతలు, ఎన్నికలు సమీపిస్తుండటంతో తగుదునమ్మా అంటూ అనేక మంది వస్తారని వాళ్లకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కరోనా సమయంలో గ్రామ గ్రామంలో, క్వారంటైన్ కేంద్రాలు, ఇళ్ళల్లో తిరిగి వారికి కావాల్సిన సదుపాయాలు అందించిన విషయం గుర్తు చేశారు.కష్టకాలంలో ప్రజలను ఆదుకోని నాయకులను ఇప్పుడు వచ్చి ప్రజలకు ఏం చేస్తారో ప్రజలే గుర్తించాల్సిన అవసరం ఉంది. ఇచ్చిన తెలంగాణ ను వెనక్కు తీసుకున్న సమయంలో మళ్ళీ కేసీఆర్ నిరాహార దీక్ష చేపట్టి సావునోట్లో తలకాయ పెట్టి చివరి అంచుల దాకా పోయిన కేసీఆర్ పోరాట పటిమ వల్లే మళ్ళీ తెలంగాణ ను సాధించుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు



దేశంలోనే ఆదర్శంగా నిలిచారని రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఎన్నుకునేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కొంతమంది నాయకులు పార్టీ ఎమ్మెల్యేలను శబదం చేశారు వారికి తగిన గుణపాఠం చెబుతానని హెచ్చరించారు. సత్తుపల్లి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, జెడ్పిటిసి ప్రమీల, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు వీర మోహన్ రెడ్డి, వెంకట్ లాల్, వైరా మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, రామనుజవరం సర్పంచ్ శీలం కోటారెడ్డి, వైస్ ఎంపీపీ శీలం శివ పార్వతి, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ

## ధాన్యాన్ని పరిశీలించిన కలెక్టర్ గౌతమ్

**తల్లాడ ఏప్రిల్ 21 (విజయం న్యూస్)**



రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి వారు అభివృద్ధి చెందాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం మిట్టపల్లి క్లస్టర్ రేజర్ల కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, కలెక్టర్ గౌతమ్ తో కలిసి మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ రైతులకు కోసం ఏర్పాటు చేసిన ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వాల హయాంలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నారని తెలిపారు. జిల్లాలో గతంలో కంటే వరి సాగు చాలా పెరిగిందన్నారు. అధికారుల అంచనాల ప్రకారం ఈ సీజన్ లో 5.37 మెట్రిక్ టన్నుల సాగు చేశారని, ఇందులో 4.03 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు తీసుకువచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 230 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది అని, అవసరాన్ని బట్టి ఇంకా అయ కొనుగోలు కేంద్రాలను పెంచుతామని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం కల్పిస్తోందని రైతులకు వివరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో స్వేచ్ఛగా అంకుకోవాచు అని, అందుకు అధికారులు అన్ని చర్యలు చేపట్టారు వివరించారు.

# కోరం గెలుపును ఎవరు ఆపలేరు

- కాంగ్రెస్ నుంచి బరిలోకి దిగితే వార్ వన్ సైడ్
- కనకయ్య అనుచరుడు చిల్ల శ్రీనివాసరావు

**(ఇల్లందు- విజయం న్యూస్)**

కోరం కనకయ్య గెలుపును ఎవరు ఆపలేరని ఆయన ప్రధాని అనుచరుడు చిల్ల శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం విజయంతో మాట్లాడారు. ఇల్లెందు నియోజకవర్గంలో బలమైన నాయకుడు కోరం కనకయ్య అన్నారు. కాంగ్రెస్ నుండి అయితే విజయం ఏకపక్షం అని తేల్చి చెప్పారు. కోరం కనకయ్యకు అన్ని వర్గాల



నుండి సంపూర్ణ మద్దతు ఉందన్నారు. కోరం హయాంలో వినలేని అభివృద్ధి జరిగిందన్నారు. సుమారు 1500 కోట్లు నిధులు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు . అలాంటి వ్యక్తిని మరోసారి ఎమ్మెల్యేగా చూడాలని నియోజవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయని, కోరం గెలిపించాలని, ప్రజలు తపనతో ఉన్నారని అన్నారు .



# గిరిజన సంక్షేమ హాస్టళ్లును సందర్శించిన యువనేత బీపీ నాయక్

**తల్లాడ ఏప్రిల్ 21 (విజయం న్యూస్)**

కేంద్ర గిరిజన శాఖ మాత్యులు అర్జున్ ముండా, ఎస్టీ మోర్చా జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు సమీర్ ఓరం, జాటోత్ హుస్సేన్ నాయక్ ఆదేశాల మేరకు చేపట్టిన గిరిజన ప్రవాసి యోజన కార్యక్రమంలో భాగంగా వైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు నర్సాపూర్ గిరిజన సంక్షేమ పాఠశాల, కళాశాలలను సందర్శించిన వైరా అసెంబ్లీ నాయకులు, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్. ఆయన హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, ఉపాధ్యాయ విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం హాస్టల్లో వారితోపాటు భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు ఇస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా బడ్జెట్లో చూపిస్తూ, ఖర్చు పెట్టే విషయంలో దొల్లతనం చేస్తోందని, గిరిజన విద్యార్థినీ విద్యార్థులు తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారని, సరైన వసతి సౌకర్యం లేక, స్వచ్ఛమైన తాగునీరు లేక, పౌష్టిక ఆహారం లేక కనీసం మౌలిక సదుపాయాల కొరతతో కష్టాలు పడి చదువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం ఐటీడీఏ పీఓ, ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి వచ్చే విద్యా సంవత్సరం లోపు సమస్యలను తక్షణమే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ఉన్నతమైన ప్రామాణాలు పాటించి పాఠశాలల హాస్టల్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మండల అధ్యక్షులు సిరిపురపు ప్రసాద్, చిలుకూరి రమేష్, భూక్య శ్రీను నాయక్, సత్యనారాయణ, పసుపులేటి సంతోష్, కొమ్ము విజయ్, సూర్య నాయక్, రఘునందన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫోటోగ్రఫీ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## మండల నూతన అధ్యక్షుడిగా ప్రశాంత్ ఏకగ్రీవ ఎన్నిక. ప్రమాణ స్వీకారం

**తల్లాడ ఏప్రిల్ 21 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా తల్లాడ మండల ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులుగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల ప్రశాంత్ (చెర్రీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .అసోసియేషన్ జిల్లా నాయకుల ఆదేశాల మేరకు తల్లాడలో అసోసియేషన్ నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ మండలంలో ఫోటో వీడియోగ్రఫీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నుండి ఫోటోగ్రాఫర్ల డబల్ బెడ్రూం ఇల్లు ఇళ్ల స్థలాలు రుణాలు మంజూరు చేయాలని కోరారు. తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సహనానికి ప్రతీక రంజాన్

**మొదటి పేజీ తరువాయి..**

ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగ మంచి హితాన్ని మానవాళికి అందిస్తుందన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం అన్నారు. సహనానికి ప్రతీక రంజాన్ మాసం అని నామ అన్నారు. కరుణ, దాతృత్వం, క్రమశిక్షణ, నిజాయతీ, నిస్వార్థత, సహనం వంటి వాటి గురించి ఇస్లాంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. లౌకికవాదాన్ని కాపాడడంలో సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రం నేడు మత సామరస్యానికి, గంగా జమున తహజీబ్ కు వేదికగా నిలిచిందన్నారు. సర్వ మతాల సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందర్నీ సమానంగా గౌరవించి, ఆదరిస్తుందన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. పేద ముస్లిం మహిళలు స్వశక్తితో ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు పండుగ కానుకగా మైనార్టీ కార్పొరేషన్ ద్వారా కుట్టుమిషన్లు అందజేస్తుందన్నారు. సాధిముబారక్ పథకం ఒక చరిత్ర అన్నారు. మైనార్టీల కోసం ప్రత్యేకించి, గురుకులాలు ఏర్పాటు చేసిందన్నారు. విదేశీ విద్యలో భాగంగా రూ.20 లక్షల గ్రాంట్ ను అందిస్తుందన్నారు. అంతేకాకుండా మసీదుల్లో తోఫా గిఫ్ట్ ప్యాకెట్లను అందించడం జరిగిందన్నారు. రంజాన్ పండుగ మానవులకు మార్గదర్శకం చేయడంతో పాటు సత్యాన్ని బోధి స్తుందన్నారు .పవిత్ర ఖురాన్ నిర్దేశించిన జీవన విధానాన్ని గడపడం ప్రధాన విధి అన్నారు. రంజాన్ పండుగ ముస్లింలలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగిస్తుందన్నారు. ముస్లింలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం ఉమ్మి కూడా మింగకుండా కఠోర ఉపవాస దీక్షలు ఆచరించడం ఎంతో అభినందనీయమన్నారు. రంజాన్ మాసంలో సమాజ్కు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. మసీదు వెళ్లలేని వారు సైతం ఉన్న స్థలాన్నే శుభ్రం చేసుకుని, ప్రార్థన చేసి, భగవంతుడి కృపకు పాత్రులవుతారని అన్నారు. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంథం ఎన్నో నైతిక విలువలను మానవాళికి నేర్పుతుందని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ప్రతిగింజను కొనుగోలు చేస్తాం



**మొదటి పేజీ తరువాయి..**

కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల కోసం ఏర్పాటు చేసిన ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, వారి సంక్షేమం కోసం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. పుష్కలమైన సాగు నీరు, ఉచిత నాణ్యమైన విద్యుత్తు అందించడంతో జిల్లాలో గతంలో కంటే వరి సాగు చాలా పెరిగిందన్నారు. అధికారుల అంచనాల ప్రకారం ఈ సీజన్ లో 5.37 మెట్రిక్ టన్నుల సాగు చేశారని, ఇందులో 4.03 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు తీసుకువచ్చే అవకాశం ఉందని అన్నారు. అంచనాలకు అనుగుణంగా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 230 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరాన్ని బట్టి ఇంకా కొనుగోలు కేంద్రాలను పెంచుతామని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం కల్పిస్తోందని రైతులకు వివరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో స్వేచ్ఛగా అమ్ముకోవచ్చని, అందుకు అధికారులు అన్ని చర్యలు చేపట్టారని వివరించారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులు పండించిన చివరి గింజను ప్రభుత్వమే కొని వారి ఖాతాల్లో నగదును జమ చేసిన విషయం మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సోములు, వ్యవసాయ శాఖ ఏడి సునీత, తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీలత, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు కంచు కోట ఖమ్మం

**మొదటి పేజీ తరువాయి..**



ఎన్నో ఏండ్లుగా నిరుద్యోగ యువత స్టడి రూమ్ ల చుట్టూ తిరుగుతూ కుటుంబాలని వదిలి రేయింబవళ్ళు కష్ట పడి చదువుతుంటే ప్రభుత్వం వారి పట్ల కనికరం లేకుండా ఉద్యోగాలను అమ్మే ప్రయత్నం చేసిందని అన్నారు. నిందితులను పట్టుకోవడంలో కూడా ప్రభుత్వం అంతా సీరియస్ గా ప్రయత్నం చేయలేదని పేపర్ లు కొన్న వాళ్లే బయటకి వచ్చి మేమే పేపర్ లు కొన్నామని చెప్పారు తప్పా ప్రభుత్వ చేసిందేమీ లేదన్నారు. కేసీఆర్ మన నీళ్ళు మన నిధులు, మన నియామకాలు అంటూ మా నీళ్ళు, మా నిధులు, మా నియామకాలు అనే స్థాయికి చేరుకున్నారని అందులో భాగంగానే నేడు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని అన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని అన్నారు. ఈ నెల 24న ఖమ్మం పట్టణంలో నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ నిరసన ర్యాలీ తో రాష్ట్ర ప్రభుత్వ వెన్నుల్లో వణుకు పుట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాల్గొనున్నట్టు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో ఇల్లందు క్రాస్ రోడ్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు సంబాని చంద్రశేఖర్,టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి,టిపిసిసి సెక్రటరీ మానవతా రాయ్,పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వర్రావు,మహ్మద్ జావేద్,పుచ్చకాయల వీరభద్రం,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,దొబ్బల సౌజన్య,బొడ్డు బొందయ్య,మొక్కా శేఖర్ గౌడ్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్,పల్లెబోయిన చంద్రం,మిక్కినేని నరేందర్,ముస్తఫా, యడవల్లి కృష్ణ, రామసహాయం మాధవి రెడ్డి, యర్రం బాలగంగాధర్ తిలక్,మద్ది శ్రీనివాస రెడ్డి,నున్నా నాగేశ్వరరావు, వెంకటరత్నం, రామూర్తి నాయక్, కట్ల రంగారావు, బెల్లంకొండ శరత్, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మన ఊరు-మనబడి కిందా మంజూరైన పనులను పూర్తి చేయండి

**మొదటి పేజీ తరువాయి..**

తల్లాడ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులు రూ. 46 లక్షల అంచనాలతో చేపట్టినట్లు ఆయన తెలిపారు. డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, టాయిలెట్ బ్లాకులు, మేజర్, మైనర్ మరమ్మత్తులు, విద్యుద్దీకరణ, త్రాగునీటి వసతి పనులు చేపట్టినట్లు ఆయన అన్నారు. కల్లూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులు రూ. 62 లక్షలతో చేపట్టినట్లు ఆయన తెలిపారు. డైనింగ్ హాల్, అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్, టాయిలెట్ బ్లాకుల నిర్మాణం చేపట్టినట్లు ఆయన అన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలని ఆయన తెలిపారు. మేజర్, మైనర్ మరమ్మత్తులు, విద్యుద్దీకరణ పనులు పూర్తి స్థాయిలో పూర్తి చేయాలన్నారు. పాఠశాలలకు మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ ఫ్లాట్ ప్యానళ్ల తరగతి గదుల్లో బిగించి, పరీక్షించాలన్నారు. బోర్డు, డిజిటల్ అన్ని అవసరాలకు ఇట్టి ప్యానళ్ల ఉపయుక్తంగా వుంటాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, పీఆర్ ఇఇ చంద్రమౌళి, టీఎస్ఇడబ్ల్యూఐడిసి డిఇ వైకుంఠాచారి, ఎంపిడిఓ రవీంద్రా రెడ్డి, తహసీల్దార్లు శ్రీలత, బాబ్జి ప్రసాద్, ఎంఇఓ ప్రసాద్, కల్లూరు సర్పంచ్ ఎల్. రఘు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.



# రఘునాథపాలెం మండలంకు రూ.263 కోట్లు ఖర్చు చేశాం

**మొదటి పేజీ తరువాయి..**

తొలుత రూ.20 లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన రఘునాథపాలెం నుండి వివి పాలెం వెళ్ళు రోడ్డు-జంక్షన్ వద్ద సైడు కాలువ స్లాబు కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించారు. రూ. 27 లక్షలతో గ్రామంలో నూతనంగా నిర్మించిన 10 అంతర్గత సీసీ రోడ్లను వారు ప్రారంభించారు. మొత్తం రూ.67 లక్షలతో పలు అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. కేవలం అభివృద్ధిపైనే ఇప్పటి వరకు రూ.263 కోట్లు ఖర్చు చేశామన్నారు. అభివృద్ధిపై చెప్పాలంటే సరిపోదని, దానికి రూ.200 కోట్లకు పైగా అనేక పథకాల ద్వారా అందించామని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుండి రఘునాథపాలెం మండలంకు సింహ భాగంలో నిధులు కేటాయించామని, నాటి మండలాను నేడు రఘునాథపాలెంను పోల్చి చూస్తే ఆనవాలే కనిపించవని అన్నారు. ఇంతటి ప్రగతి మన ప్రభుత్వం తోనే సాధ్యమైంది అని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి స్థాయిలో వేయగలిగామని, ఇంకా వేయడానికి ఎక్కడ మిగిలి లేవని, అవసరం ఉన్న చోట వెతికి మరి వేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే రైతులు పొలాలకు వెళ్లేందుకు డొంక రోడ్లు కూడా వదలకుండా వేశామని, గత ఏడాది రూ.2 కోట్లు నిధులు, మళ్ళీ ఈ ఏడాది రూ.2.40 కోట్లు తీసుకొచ్చి డొంకలు కూడా వెస్తున్నమని దీనితో గ్రామాల రూపు రేఖలే మారిపోయాయని అన్నారు. గ్రామ సర్పంచ్ మెంటెం రామారావు అధ్యర్యం లో జరిగిన కార్యక్రమంలోడీసీసీబీ బ్యాంక్ చైర్మన్ కురాకుల నాగభూషణం, జడ్పీటీసీ ప్రియాంక, వైస్ ఎంపీపీ గుత్తా రవి, సర్పంచ్లు మాదంశెట్టి హరిప్రసాద్, ప్రదీప్, ఆత్మ చైర్మన్ లక్ష్మణ నాయక్, నాయకులు జహీర్ అలీ, మద్దినేని వెంకటరమణ, పిన్ని కోటేశ్వర రావు, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్యామ్ ప్రసాద్, పీఆర్ ఏఈ ఆదిత్య రాజ్, తహసిల్దార్ నర్సింహరావు, ఎంపీడీవో రామకృష్ణ తదితరులు ఉన్నారు.